విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

నిజాంపేట పాఠశాలలో విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేస్తున్న మెదక్ ఆర్డీవో రమాదేవి

నిజాంపేట, జూలై 30 : విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని నిర్వాహకులకు మెదక్ ఆర్డీవో రమాదేవి సూచించారు. మంగళవారం నిజాంపేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆమె ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ.. వంటశాల ఆవరణతో పాటు పాఠశాల పరిసరాలు శుభ్రంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. అనంతరం నూతనంగా నిర్మిస్తున్న తహసీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో హెచ్ఎం జ్జాలమాల, తహసీల్దార్ సురేశ్‌కుమార్, ఆర్ఐ గంగాధర్ గౌడ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

రికార్డులను పరిశీలిస్తున్న డీఎస్పీ వెంకటరెడ్డి

నిజాంపేట, జూలై 30 : ప్రజలకు ఎలాంటి ఇబ్బంది తలెత్తినా పోలీసులు అప్రమత్తంగా వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తూప్రాన్ డీఎస్పీ వెంకట్‌రెడ్డి సూచించారు. మంగళవారం ఆయన నిజాంపేట పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించారు. పలు కేసులకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పోలీస్‌స్టేషన్ వచ్చే ఫిర్యాదుదారుల పట్ల సిబ్బంది మర్యాదగా ప్రవర్తించి సమస్యను గుర్తించాలన్నారు. కార్యక్రమంలో ఎస్సై శ్రీనివారెడ్డి, సిబ్బంది ఉన్నారు.

బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్సీ శేరి సుభాశ్‌రెడ్డి

నిజాంపేట, జూలై 30 : ఎమ్మెల్సీ శేరి సుభాశ్‌రెడ్డి కూచన్‌పల్లిలోని తన వ్యవసాయ క్షేత్రంలో మంగళవారం చల్మెడ గ్రామానికి చెందిన రాజయ్యకు రూ.60 వేలు, లక్ష్మీకి రూ.42 వేలు, యాదగిరికి రూ.18 వేలు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందచేశారు. కార్యక్రమంలో చల్మెడ మాజీ సర్పంచ్ నర్సింహారెడ్డి, ఉపసర్పంచ్ రమేశ్, తిరుమల ఆలయ కమిటీ మెంబర్ రమేశ్, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

ఆశ వర్కర్లకు మద్దతు పలుకుతున్న బీఆర్ఎస్ నాయకులు

అల్లాదుర్గం, జూలై 30 : ఆశ వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని బీఆర్ఎస్ టేక్మాల్ మండల నాయకులు డిమాండ్ చేశారు. ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం చలో హైదరాబాద్ కార్యక్రమానికి పిలుపునిచ్చింది. దీంతో మండలంలోని ఆశ వర్కర్లను పోలీసులు ముందుస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా వారికి మద్దతుగా బీఆర్ఎస్ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బక్తుల వీరప్ప మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించకుండా అక్రమ అరెస్టులకు పాల్పడుతుందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వారి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా యువత కార్యదర్శి నాయికోటి భాస్కర్, మండల నాయకులు సుధాకర్, మహేందర్, రమని, సంజీవులు, గోవింద్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

నర్సాపూర్, జూలై 30 : ప్రభుత్వం సమస్యలను పరిష్కరించకుండా ముందస్తు అరెస్టులు చేస్తూ ఉద్యమాలను ఆపలేరని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కడారి నాగరాజు హెచ్చరించారు. ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించి, ఫిక్స్‌డ్ వేతనం రూ.18వేలు ఇవ్వాలని చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని చేపట్టడంతో మంగళవారం ఉదయం సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కడారి నాగరాజును పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా సీఐటీయూ నాయకులు, ఆశ వర్కర్లను అరెస్ట్ చేయడం దారుణమన్నారు.

గ్రామ పంచాయతీ కార్మికుల ముందస్తు అరెస్టు

వెల్దుర్తి, జూలై 30: గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర కార్యవర్గం పిలుపు మేరకు మంగళవారం తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమానికి తరలివెళ్లకుండా పంచాయతీ కార్మికులను వెల్దుర్తి పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. విషయం తెలుసుకున్న సీఐటీయూ మండల కార్యదర్శి గౌరి వారికి మద్దతుగా కార్మికులతో పాటు పోలీస్‌స్టేషన్‌లో ఉన్నారు. ఈ సందర్భంగా గౌరీ మాట్లాడుతూ.. పంచాయతీ కార్మికులను పట్టించుకోని ప్రభుత్వం నియంతృత్వ, నిజాం పాలనను తలపించేలా ఎక్కడికక్కడ నిర్బంధించడంపై మండిపడ్డారు. అరెస్టు అయిన వారిలో కార్మికులు దుర్గాప్రసాద్, పెంటయ్య, నర్సింహులు, ఏసు, పోచమ్మ, శేఖర్‌లతో పాటు పలువురు కార్మికులు ఉన్నారు.

అర్హులందరికీ పంట రుణమాఫీ

- మెదక్ జిల్లాలో 21,517 మంది రైతులకు రూ.202.98 కోట్లు విడుదల
- కలెక్టర్ రాహుల్ రాజ్



రుణమాఫీ చెక్కులను రైతులకు అందజేస్తున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

మెదక్, జూలై 30 (నమస్తే తెలంగాణ) : అర్హత ఉన్న ప్రతి రైతుకు పంట రుణమాఫీ అందేలా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. రెండో విడుత రూ.లక్షా 50వేలలోపు పంట రుణం ఉన్న రైతులకు నిధుల విడుదల సందర్భంగా మంగళవారం సమీకృత కలెక్టర్ భవన సముదాయం మీటింగ్ హాల్‌లో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం రైతును రాజు చేయాలనే ఉద్దేశంతో వారికి సరైన సమయంలో రుణమాఫీ చేసిందని తెలిపారు. రైతులకు పెట్టుబడి ఖర్చులు, ఎరువులు, పురుగుమందుల అవసరాలకు ఈ నిధులు పనికొస్తాయని తెలిపారు. క్షేత్రస్థాయిలోని రైతులను రుణ విముక్తి చేయాలనే సదుద్దేశంతో ప్రభుత్వం నిధులను విడుదల చేసిందని తెలిపారు. జిల్లాలోని 21,517 మంది రైతులకు రూ.202.98 కోట్ల నిధులు విడుదల చేసినట్లు పేర్కొన్నారు. రుణమాఫీకి సంబంధించి ఎలాంటి సందేహాలు, ఫిర్యాదులు ఉంటే క్షేత్రస్థాయిలో ఏఈవోలు, మండల స్థాయిలో ఏవో, జిల్లా స్థాయిలో డీఏవో కార్యాలయాల్లో ప్రత్యేక ఫిర్యాదు విభాగాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఏమైనా సందేహాలు ఉంటే సంబంధిత అధికారుల ద్వారా నివృత్తి చేసుకోవాలన్నారు. రుణమాఫీ చేసిన రైతుల ఖాతాలను రెన్యువల్ చేసి వారికి కావాల్సిన డబ్బులను వెంటనే విడుదల చేయాలని బ్యాంకర్లను కోరారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్, జిల్లా సహకార శాఖ అధికారి కరుణ, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ నరసింహామూర్తి, జిల్లా వ్యాప్తంగా ప్రాథమిక సహకార సంఘం చైర్మన్లు, అదనపు వ్యవసాయ సహాయ సంచలకులు, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు, ప్రాథమిక సహకార సంఘం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

బాలల హక్కులను రక్షించాలి

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మీశారద

మెదక్ అర్బన్, జూలై 30 : బాలల హక్కులను రక్షించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.లక్ష్మీశారద అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్లాన్ ఇండియా ఎన్‌జీవో ప్రారంభ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఈ సంస్థ బాలికలపై లైంగిక దాడులు జరగకుండా చూస్తుందని తెలిపారు. బాలికల మీద లైంగిక దాడులకు గురి కాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి రీటాలాల్‌చంద్, మెదక్ డీడబ్ల్యూ బ్రాహ్మోజీ, ప్లాన్ ఇండియా టెక్నికల్ అడ్వైజర్ మానబ్ రాయ్ పాల్గొన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

శివ్వంపేట, జూలై 30 : గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన ఘటన మంగళవారం ఉదయం చండి గ్రామ విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలో జరిగింది. బాధిత కుటుంబసభ్యులు, పోలీసులు తెలిపిన వివరాలు.. మండలంలోని గంగాయిపల్లికి చెందిన ఒగ్గు భిక్షపతి (59) మిషన్ భగీరథ వాటర్ మెన్‌గా చండి, భోజ్యతండా, గంగాయిపల్లి, గోమారం, బిజిలిపూర్ గ్రామాలకు నీటి సరఫరా చేసే విధులు నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నాడు. రోజు మాదిరిగానే భిక్షపతి తన ద్విచక్ర వాహనంపై విధులకు వెళ్తుండగా మంగళవారం ఉదయం చండి సబ్‌స్టేషన్ వద్ద గుర్తు తెలియని వాహనం బలంగా ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహిపాల్ రెడ్డి తెలిపారు.

నేడు మున్సిపల్ సమావేశం

మెదక్ మున్సిపాలిటీ, జూలై 30 : మెదక్ మున్సిపల్ సాధారణ సర్వసభ్య సమావేశం బుధవారం ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గౌరవ సభ్యులు, అధికారులు సకాలంలో హాజరు కావాలన్నారు.

ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలి

రోగుల నమోదు రిజిష్టర్‌ను పరిశీలిస్తున్న జిల్లా వైద్యాధికారి శ్రీరామ్

చిన్నశంకరంపేట, జూలై 30 : ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని జిల్లా వైద్యాధికారి శ్రీరామ్ సూచించారు. సూరారం గ్రామానికి చెందిన విద్యార్థి నిఖిల్ డెంగీ వ్యాధితో మృతి చెందిన విషయం తెలిసిందే. దీంతో అప్రమత్తమైన వైద్య సిబ్బంది మంగళవారం సూరారం గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సుమారు 130 మందికి వైద్య పరీక్షలు మరో 50మందికి రక్త పరీక్షలు నిర్వహించామని చిన్నశంకరంపేట వైద్యాధికారి సాయిసింధు తెలిపారు. గ్రామంలో సుమారు 20 మంది జ్వరాలతో బాధపడుతున్నట్లు గుర్తించామన్నారు. వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు. సూరారం గ్రామాన్ని జిల్లా వైద్యాధికారి శ్రీరామ్, ఉపవైద్యాధికారి అనిలా, మలేరియా అధికారి విజయేందర్ సందర్శించారు. అనంతరం వారు గ్రామంలో జ్వరంతో బాధపడుతున్న వారి ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరించారు. ఇంటింటి సర్వేలో వివరాలు సేకరించడంలో నిర్లక్ష్యం వహించడంపై ఆయన వైద్య సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో దామోదర్, వైద్యులు ఉదయ్ నందిని, నవీన్, శ్రీనివాస్, బాల నర్సమ్మ , కవితా, ప్రియాంక స్వప్న, మంజుల గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి

రామాయంపేటలో మొక్క నాటుతున్న మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్

రామాయంపేట, జూలై 30 : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్ తెలిపారు. వన మహోత్సవంలో భాగంగా మంగళవారం పట్టణంలోని వెంకటగిరి వెంచర్లో ఆయన మొక్కలు నాటారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొక్కలు నాటడంతో కాలుష్యాన్ని అరికడతాయన్నారు. కార్యక్రమంలో కమిషనర్ దేవేందర్, వైస్ చైర్మన్ పుట్టి విజయలక్ష్మి, పీఏసీఎస్ చైర్మన్ బాదె చంద్రం, పట్టణ అధ్యక్షుడు నాగరాజు, కౌన్సిలర్లు దేమె యాదగిరి, సుందర్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్‌లో..

నర్సాపూర్, జూలై 30 : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని ఫైర్ ఆఫీసర్ ప్రశాంత్ తెలిపారు. నర్సాపూర్ పట్టణంలోని సేయింట్ డాన్ బాస్కో హై స్కూల్ డైరెక్టర్ నర్సిరెడ్డి ఆధ్వర్యంలో గురువారం వన మహోత్సవం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఫైర్ ఆఫీసర్ ప్రశాంత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల నుంచి ప్రధాన రోడ్డు మీదుగా విద్యార్థులతో కలిసి బారీ ర్యాలీ చేపట్టారు. అనంతరం పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటి నీరు పోశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ యశ్వంత్‌రెడ్డి, ప్రిన్సిపాల్ మేఘన, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సోమక్కపేటలో..

చిలిపిచెడ్, జూలై 30 : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఎస్సై షేక్ మహబూబ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని సోమక్కపేట గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఎస్సై ప్రజలకు మొక్కలను అందజేశారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన యువకుడిని హత్య చేశారంటూ ఆందోళన

శివ్వంపేట పోలీస్‌స్టేషన్ ఎదుట ఆందోళన చేస్తున్న గిరిజనులు

శివ్వంపేట, జులై 29 : దొంగతనం నెపంతో గిరిజన యువకుడిని కొట్టి చంపారనే అనుమానంతో మృతుడి బంధువులు ఆందోళన చేపట్టిన ఘటన శివ్వంపేట పోలీస్‌స్టేషన్ ఎదుట జరిగింది. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు.. మండలంలోని రెడ్యాతండా గ్రామ పంచాయతీ పరిధిలోని వెంకృతండాకు చెందిన గుగ్లోత్ కుమార్ (26) ఇదే తండాలో సోమవారం రాత్రి ఒక ట్రాక్టర్ బ్యాటరీ దొంగతనం చేశాడనే అనుమానంతో లచ్చిరెడ్డిగూడెం పరిధిలోని శివ్వయ్యగూడెం తండా, రెడ్యాతండా, వెంకృతండాకు చెందిన ముగ్గురు కలిసి గుగ్లోత్ కుమార్‌ను కొట్టి చంపి, ఉరి వేశారని వారిపై వెంటనే చర్యలు చేపట్టాలని మృతుడి బంధువులు ఆరోపించారు. కుటుంబ కలహాలతోనే కుమార్ ఉరి వేసుకొని మృతి చెందాడని మరో వర్గం నిరసన చేపట్టారు. మృతుడు కుమార్ భార్య పిల్లతో ఆరు నెలల నుంచి తల్లిగారింటికి వెళ్లడంతో మనస్తాపం చెంది ఉరి వేసుకున్నట్లు మరో వర్గం సభ్యులు ఆరోపిస్తూ ఆందోళన చేపట్టారు. తూప్రాన్ సీఐ రంగ కృష్ణ ఆధ్వర్యంలో ఎస్సై మహిపాల్‌రెడ్డి పోలీస్ సిబ్బందితో కలిసి ఇరువర్గాలను చెదరగొట్టారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా సీఐ రంగ కృష్ణ ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. కుమార్ కేసు విషయంలో దర్యాప్తు చేపట్టి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సైలు మహిపాల్ రెడ్డి, సుభాష్ గౌడ్, శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

శాకంబరిగా రేణుకా ఎల్లమ్మ

మెదక్ మున్సిపాలిటీ, జూలై 30 : ఆషాఢ మాసం పురస్కరించుకొని మంగళవారం జిల్లా కేంద్రంలోని రేణుకాంబ ఆలయంలో రేణుకా ఎల్లమ్మ శాకంబరి మాతగా భక్తులకు దర్శనమిచ్చారు.

ఉపాధి పనులపై సామాజిక తనిఖీ

కొల్చారం, జూలై 30 : స్థానిక ఎంపీపీ కార్యాలయంలో మంగళవారం జాతీయ గ్రామీణ ఉపాధి పథకం పనులపై 14వ విడుత సామాజిక తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన డీఆర్‌డీవో శ్రీనివాస రావు మాట్లాడుతూ.. మండల పరిదిలోని 21 పంచాయతీల్లో 5 కోట్ల 47 లక్షల 94 వేల 98 రూపాయల పనులు జరిగాయన్నారు. వీటిలో 47 వేల 435 రూపాయలు రికవరీ, 18 వేల రూపాయలు ఫీల్డ్ అసిస్టెంట్లకు ఫెనాల్టీ విధించామన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డీఆర్‌డీవో రంగాచారి, డీపీవో శ్రీహరి, రమాకాంత్, హెచ్ఆర్ రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కుల వివక్ష పాటిస్తే కేసులు

చిలిపిచెడ్, జూలై 30 : కుల వివక్ష పాటిస్తే చట్టపరంగా కేసులు తప్పవని ఎస్సై షేక్ మహబుబ్, ఆర్ఐ నాగరాజు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని సోమక్కపేటలో గ్రామస్తులతో కలిసి పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

పౌర హక్కులపై అవగాహన

మనోహరాబాద్, జూలై 30 : పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా అధికారులు పాలాట గ్రామస్తులకు పౌర హక్కులపై మంగళవారం అవగాహన కల్పించారు. కార్యక్రమం లో ఎస్సై సుభాశ్ గౌడ్, ఆర్ఐ దీక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ ఉపకులాల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

నర్సాపూర్, జూలై 30 : కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు వెంటనే ఎస్సీ ఉపకులాల కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని ఎస్సీ ఉపకులాల పోరాట సమితి ఉమ్మడి మెదక్ జిల్లా ఉపాధ్యక్షుడు శాఖమూరి యాదగిరి హోళియదాసరి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్పొరేషన్‌కు చైర్మన్‌గా ఎస్సీ 57 ఉపకులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు బైరి వెంకటేశం మోచీని నియమించాలని కోరారు. కొన్నేండ్లుగా దళితుల్లో అత్యంత వెనుకబడిన ఎస్సీ ఉపకులాల హక్కుల కోసం, వారి అభ్యున్నతి కోసం ఈ కార్పొరేషన్ ఉండాలన్నారు.

ఆర్టీసీ బస్సు, కారు ఢీ

నిజాంపేట, జూలై 30 : ఎదురెదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సు, కారు ఢీకొన్న ఘటన మండలంలోని నందిగామ శివారులో మంగళవారం జరిగింది. ఎస్సై శ్రీనివాస్‌రెడ్డి తెలిపిన వివరాలు.. దుబ్బాక డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు దుబ్బాక నుంచి నిజాంపేట మీదుగా సికింద్రాబాద్ వైపు వెళ్తున్నది. ఈ క్రమంలో నందిగామ గ్రామ శివారులో రామాయంపేట వైపు నుంచి నిజాంపేటకు వెళ్తున్న కారు అతివేగంగా వచ్చి బస్సును ఢీకొట్టింది. కారు డ్రైవర్ అజాగ్రత్తతోనే ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న నలుగురు వ్యక్తులకు తీవ్రగాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం క్షతగాత్రులను ప్రభుత్వ దవాఖానకు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

రుణమాఫీ కానీ రైతులు అధికారులను సంప్రదించాలి

శివ్వంపేట, జులై 30 : పంట రుణమాఫీ కానీ రైతులు వ్యవసాయశాఖ అధికారులను సంప్రదించాలని డీసీసీబీ డైరెక్టర్ బాన్సవాడ గోవర్ధన్‌రెడ్డి అన్నారు. మంగళవారం శివ్వంపేట పీఏసీఎస్ చైర్మన్ వెంకటరాంరెడ్డి అధ్యక్షతన సొసైటీ బ్యాంకులో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో డీసీసీబీ అసిస్టెంట్ మేనేజర్ కృష్ణాకర్, బ్యాంకు సీఈవో మధు యాదవ్, డైరెక్టర్లు కొత్తపేట యాదయ్యగౌడ్, అల్లాడి వీరేశం, సునీతా భిక్షపతిరెడ్డి, అంజిరెడ్డి, బల్వంత్ రెడ్డి, పెంటాగౌడ్, కుమ్మరి వీరస్వామి, సీతారాం తండా మాజీ సర్పంచ్ సోని రవినాయక్, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

జీడిపల్లిలో పట్టపగలు చోరీ

మనోహరాబాద్, జూలై 30 : పట్టపగలే చోరీకి పాల్పడి మూడు తులాల బంగారు ఆభరణాలను అపహరించిన ఘటన మనోహరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై సుభాశ్‌గౌడ్ తెలిపిన వివరాలు.. జీడిపల్లికి చెందిన బొల్లెబోయిన శేఖర్ కుటుంబ సభ్యులు సోమవారం పని నిమిత్తం బయటకు వెళ్లారు. గుర్తు తెలియని దుండగులు ఇంట్లోకి ప్రవేశించి మూడు తులాల బంగారు గొలుసులతో పాటు కొంత నగదు ఎత్తుకెళ్లారు. శేఖర్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మెదక్ రూరల్ ఎస్సైగా లింగం

మెదక్‌రూరల్, జూలై 30 : మెదక్ రూరల్ ఎస్సైగా లింగం మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. సిద్దిపేట జిల్లాలోని తొగిట పోలీసు స్టేషన్‌లో ఎస్సైగా పని చేస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ పని చేసిన ఎస్సై అమర్ ఏప్రిల్ లో సస్పెండ్ కావడంతో అప్పటి నుంచి ఏఎస్సై శివకూమార్ ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్నారు. ఎస్సైగా లింగం బాధ్యతలు స్వీకరించిన తర్వాత రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. బాధ్యతలు స్వీకరించిన ఎస్సైకి సిబ్బంది అభినందనలు తెలిపారు.

విద్యార్థులకు టై, బెల్టుల పంపిణీ

చిన్నశంకరంపేట, జూలై 30 : చందంపేట ప్రాథమిక పాఠశాలకు చెందిన 1998-99 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు మంగళవారం విద్యార్థులకు టై, బెల్టులు పంపిణీ చేశారు. విద్యార్థులు బాగా కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలను ఎదిగి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు గ్రామానికి మంచి పేరు తేవాలని సూచించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మధుసూదన్‌గౌడ్, కృష్ణ, సుధాకర్, లింగం, నవీన్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు శివప్రసాద్, శ్రీధర్, సంతోష్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా రేణుకా ఎల్లమ్మ బోనాలు

మెదక్ మున్సిపాలిటీ: ఉత్సవంలో మహిళలు

రామాయంపేట, జూలై 30 : పట్టణంలోని రేణుకా ఎల్లమ్మ బోనాలు ఘనంగా జరిగాయి. మంగళవారం పట్టణంలోని ఏడీదుల ఎల్లమ్మ, రైతు బజార్ ఎలమ్మ, కేసీఆర్ కాలనీ రేణుకా ఎల్లమ్మ వద్ద జరిగిన ఉత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, బీఆర్ఎస్ మెదక్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంఠారెడ్డి తిరుపతి రెడ్డి, పురపాలక చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ బాదె చంద్రం, పీసీసీ కార్యదర్శి సుప్రభాతరావు, అధికార ప్రతినిధి పల్లె రాంచందర్‌గౌడ్, రమేశ్‌రెడ్డి, గజవాడ నాగరాజులు పాల్గొని పూజలు చేశారు. మాజీ ఎమ్మెల్యే హన్మంతరావుకు కేసీఆర్ కాలనీ వాసులు సమస్యలు తీర్చాలని వినతిపత్రం అందజేశారు. అక్కడికక్కడే విద్యుత్ స్తంభాలను వెంటనే కాలనీలో బిగించాలని విద్యుత్ అధికారులకు ఫోన్‌లో తెలిపారు. ఈ విషయమై విద్యుత్ అధికారులు కాలనీకి చేరుకుని రోడ్డును పరిశీలించారు.

భక్తిశ్రద్ధలతో నల్లపోచమ్మ బోనాలు

మెదక్ మున్సిపాలిటీ, జూలై 30 : ఆషాఢ మాసం చివరి మంగళవారం కావడంతో జిల్లా కేంద్రం మెదక్‌లో ఆరె కటికె సంఘం ఆధ్వర్యంలోమాత నల్లపోచమ్మ బోనాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బోనాల ఊరేగింపు పట్టణంలోని చమన్, రాందాస్ చౌరస్తా, పాత బస్టాండ్ మీదుగా ఆటోనగర్‌లోని నల్లపోచమ్మ ఆలయానికి చేరుకొంది. ఉత్సవంలో మాజీ కౌన్సిలర్ రాధ, కటికె సంఘం నాయకులు గోవింద్, లింగాజీ, నారాయణ, శ్రీనివాస్ తదితరు పాల్గొన్నారు.

ఉపకార వేతనాలు వెంటనే విడుదల చేయాలి

ఆందోళన చేస్తున్న విద్యార్థులు

పాపన్నపేట, జూలై 30 : విద్యార్థులకు సంబందించిన ఉపకార వేతనాలు, ఫీజురీయింబర్స్‌మెంట్‌ను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ మండల అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం పాపన్నపేటలోప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న ఉపకార వేతనాలు మంజూరు చేయాలని ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ఆందోళన చేశారు. కార్యక్రమంలో రాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఏడుపాయల హుండీ ఆదాయం రూ.50.28లక్షలు

పాపన్నపేట, జూలై 30 : ఏడుపాయల వనదుర్గామాత ఆలయానికి హుండీల ద్వారా రూ .50లక్షల 28వేల 595 ఆదాయం దేవాదాయ ధర్మాదాయ శాఖకు వచ్చిందని చైర్మన్ బాలగౌడ్, ఈఓ కృష్ణమోహన్‌లు వెల్లడించారు. భక్తులు సమర్పించిన కానుకలను సిబ్బంది, రాజ రాజేశ్వ సేవాసమితి సభ్యులు లెక్కించారు. వెండి, బంగారం మినహా నగదు రూపంలో రూ.50లక్షల 28వేల 595 సమాకూరినట్లు ఈవో తెలిపారు. కార్యక్రమంలో సభ్యులు వెంకటేశం, మనోహర్, చక్రపాణి, మోహన్‌రావు, పెంటయ్య, నాగాభూషణం, రఘు, యాదయ్య, సాయిలు, బాగారెడ్డి, ఆలయ సిబ్బంది, సూర్యశ్రీనివాస్, లక్ష్మీనారాయణ, మధుసూదన్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, శ్రీనివాస్‌శర్మ పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న ఉద్యోగికి స